# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 174 పేజీలు - 8 ఆదివారం 18 మే 2025


## ఢిల్లీలో ఈదురు గాలుల వర్షం

### - గోడ కూలి నలుగురి మృతి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 17:** దేశ రాజధాని ఢిల్లీలో శనివారం మధ్యాహ్నాం హఠాత్తుగా వాతావరణంలో మార్పు సంభవించింది. దుమ్ము తుఫాన్, ఈదురు గాలులతో కూడిన వర్షంతో పాటు స్వల్పంగా వడగళ్ల వాన కురిసింది. ఈదురు గాలుల కారణంగా న్యూ అశోక్ నగర్‌లోని మెట్రో షెడ్‌కు నష్టం ఏర్పడింది.వర్షం కారణంగా సాయంత్రం సెంట్రల్ ఢిల్లీలో నిర్మాణంలో ఉన్న ఓ గోడ కూలి నలుగురు కార్మికులు మృతి చెందగా,మరో ఇద్దరు గాయపడ్డారు. మరోవైపు ఉత్తర తమిళనాడులో పలు జిల్లాల్లో శనివారం విస్తారంగా వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో శని, ఆదివారాలు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఉష్ణోగ్రతలు 1-3 డిగ్రీలు తగ్గొచ్చని వెల్లడించింది.

## మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసు కొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం.

వివరాలు 2లో

## పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

### - అఖిలపక్షం ఏర్పాటు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 17:**ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, సరిహద్దు వద్ద చోటు చేసుకున్న ఉద్రిక్తతల క్రమంలో పాకిస్తాన్ పై భారత్.. దౌత్య యుద్ధానికి సిద్ధమైంది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించడానికి కేంద్ర ప్రభుత్వం.. అఖిలపక్షం ఏర్పాటు చేసి.. ఆ బృందాన్ని భాగస్వామ్య దేశాలకు పంపనుంది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ దాడి తర్వాత భారత్.. సరిహద్దు ఉగ్రవాదంపై నిరంతర పోరాటాన్ని తెలియజేసేందుకు మే నెల చివరిలో కేంద్ర ప్రభుత్వం ఏడుగురు అఖిలపక్ష ప్రతినిధులను కీలక భాగస్వామి దేశాలకు పంపబోతోంది. ఈ అఖిలపక్షంలో కాంగ్రెస్ నుండి శశి థరూర్, బిజెపి నుండి రవిశంకర్ ప్రసాద్, జెడియు నుండి సంజయ్ కుమార్ ఝా, బిజెపి నుండి బైజయంత్ పాండా, డిఎంకె నుండి కనిమొళి కరుణానిధి, ఎన్‌సిపి

వివరాలు 2లో

## భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

### - పాక్ ప్రధాని షెహబాజ్ ఒప్పుకోలు



**తొలి అక్షరం/ఇస్లామాబాద్,మే17:** ఇటీవలి ఆపరేషన్ సిందూరలో భాగంగా తమ దేశం భారతదేశపు క్షిపణుల దాడిలో తమ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసమైనట్లు పాకిస్థాన్ అంగీకరించింది. దేశ ప్రధాని షెహబాజ్

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

### - తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య




**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామీ వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాల న్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు

వివరాలు 2లో

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

- కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
- అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** దశాబ్దాల పాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా,

వివరాలు 2లో

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం




**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్య మంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని

వివరాలు 2లో



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి

వివరాలు 2లో

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

### - భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత



**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం

వివరాలు 2లో

## మహిళలే దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తు న్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కు కుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

(మొదటి పేజీ తరువాయి)

నుండి సుప్రియా సులే, శివసేన నుండి ఏక్‌నాథ్ షిండే చోటు కల్పించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. "ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటం నేపథ్యంలో అఖిలపక్ష ప్రతినిధులు ఈ నెల చివర్లో UN భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామి దేశాలను సందర్శిస్తారు. అన్ని రూపాల్లో, వ్యక్తీకరణలలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జాతీయ ఏకాభిప్రాయం, దృఢమైన విధానాన్ని అఖిలపక్ష ప్రతినిధులు ప్రదర్శిస్తారు. ఉగ్రవాదంపై శూన్య సహనం అనే బలమైన సందేశాన్ని వారు ప్రపంచానికి తెలియజేస్తారు" అని పేర్కొంది.

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోం దన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలే దని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నా మనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.



## భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

(మొదటి పేజీ తరువాయి)

షరీఫ్ తొలిసారిగా శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు. తమ వైమానిక స్థావరాలకు ఎటువంటి ముప్పు జరగలేదని ఇంతకాలం పాక్ సైన్యం, నాయకత్వం చెపుతూ వచ్చింది అయితే ఇందుకు భిన్నంగా షరీఫ్ అధికారిక ప్రకటన వెలువడింది. భారత్ క్షిపణుల దెబ్బ భరించాల్సి వచ్చిందని, తమ దేశ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన తెలిపారు. ఈ నెల పదవ తేదీన ఉదయ ంపూట నమాజులు ముగించుకుని తరువాత ఈతకు వెళ్లానని ఈ దశలో తన సెక్యూర్డ్ ఫోన్ మోగిందని , తనకు సైనిక ప్రధానాధికారి జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ ఫోన్ చేశారని గుర్తు చేసుకున్నారు. దేశంలోని కీలకమైన నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌ను టార్గెట్‌గా చేసుకుని భారతదేశ అత్యంత శక్తివంతమైన క్షిపణుల దాడి జరిగింది. ఈ వైమానిక స్థావరం పరిసరాల్లోని కనుమలలోనే అత్యంత రహస్యంగా పాక్ అణ్వాయుధాలు దాచి ఉంచారని వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ నిల్వలకు ఏమైనా ముప్పు వాటిల్లిందా లేదా అనేది ప్రస్తావించకుండా పాక్ ప్రధాని క్షిపణి దాడులు జరిగాయి. వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వివరించారు. తెల్లవారుజామున తనకు దాడి గురించి సమాచారం అందిందని తెలిపారు. భారత క్షిపణి దాడులను తిప్పికొట్టేందుకు చైనా ఆయుధ సంపత్తితో పాటు స్వదేశీ పరిజ్ఞానపు రక్షణవ్యవస్థలను వాడామని చెప్పారు. అయితే వైమానిక స్థావరాలకు ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది చెప్పలేదు. సమీపంలో అణు స్థావరాలపై దాడి జరిగినట్లు, అక్కడ రేడియేషన్ జరిగి, స్థానికుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్నట్లు వచ్చిన వార్తలపై ప్రధాని స్పందించలేదు.

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్‌ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు

● పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/కాళేశ్వరం,మే17:** కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 17:** సామాజిక వ్యవహారశైలిలో కొట్టోచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.



## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

● ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

● హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని సర్దుతున్న జేసీబీల వీడియోలను కూడా హైడ్రాకు పంపించాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు- కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ ఇందులో భాగం కావాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి: మహేశ్‌కుమార్ గౌడ్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే17:** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాక్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి.. కోల్పోయిందేమిటో చెప్పాలని ఆయన అన్నారు. మతం పేరిట రాజకీయాల్లో లబ్ధి పొందడం బిజెపికి పరిపాటి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ కోసం సంవిధాన్ బచావో కమిటీ వేస్తామని తెలిపారు. 2026లో డీలిమిటేషన్ దృష్ట్యా.. పార్టీకి సలహాలు.. సూచనలు ఇచ్చేందుకు డీలిమిటేషన్ కమిటీ వేస్తామని అన్నారు. అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. ఉనికి కోసమే బిఆర్ఎస్ నేతల ఆరాటం అని.. కవిత, కెటిఆర్, హరీశ్‌రావుల మధ్య పోరు నెలకొందని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బిఆర్ఎస్ కనపడదు అని తెలిపారు. తాజాగా మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ.. మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసత్య ప్రచారంపై సైబర్‌క్రైమ్‌లో కొండ సురేఖ ఫిర్యాదు చేస్తారని స్పష్టం చేశారు. తెలంగాణ సిఎం మార్పు అనేది ప్రతిపక్షాల కల్పి కుట్ర అని అన్నారు.



## వ్యవసాయ మార్కెట్ గోదాము వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ప్యారా లీగల్ వాలంటీర్స్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశానుసారం శనివారం(తేదీ: 17-05-2025)నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో ఆత్మకూర్(ఎం) మండలంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాము వారి యొక్క వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రంను పారా లీగల్ వాలంటీర్లు కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్యలు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. అక్కడ తూకం(క్వాంట) పనితీరును పరిశీలించడం జరిగింది. రైతుల పంట కొనుగోలు రశీదులు, ట్రక్ షీట్ బుక్ లను పరిశీలించడం జరిగింది. అక్కడ మార్కెట్లో శనివారం రోజు రైతు నాతి స్వామి వద్దు కాంట వేసి తూకం పరిశీలించి చూసి 41.50 గ్రామ్స్ తూకం మొగ్గు వేయగా ఇలా ఎందుకు అధనంగా వేస్తున్నారని నిర్వాహకులు పి సంధ్యా రాణిని అడిగి మండలించనైనది.రైతులు నష్టపోతున్న తీరును మరియు హమాలీ ఛార్జ్ 49-00 రూపాయలు వసూలు చేస్తున్నారని,నిలదీయ్యటం జరిగింది .అక్కడ తాగు నీటి సౌకర్యం కల్పిస్తున్నారు. గమనించటం జరిగింది. ధాన్యము తరలించేందుకు లారీలు అదనంగా పంపించి తొందరగా దిగుమతి చేసుకోవాలని మిల్లర్ల యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడారు. రైతులకు జరిగే నష్టాన్ని గమనించి వారికి తెలియజేయడం జేసి రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. దీనిపై పూర్తి వివరాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారికి నివేదిక అందజేయడం జరుగుతుంది అని అన్నారు.

## ఆలేరు నూతన సీఐ కొండల రావుకి జనని స్వచ్ఛంద సేవా సంస్థ బృందంచే చిరు సత్కారం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రోజు ఆలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కొండల రావుని సంస్థ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారిస్తూ, వారి చేతుల మీదుగా రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం- అంబులెన్సును సమయానికి గమ్యానికి చేరుద్దాం అనే పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదం భాస్కర్-జననీ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ మరియు చైర్మన్ మైదం భాస్కర్, అధ్యక్షులు పేరపు ఆనంద్, కన్వీనర్ కమలాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బసంతపూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతపూర్ గ్రామంలో హనుమాన్ స్వాములు నిర్వహించిన హెూమం,గణపతి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో,సాయి బాబా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల దరఖాస్తులను పురోగతిని త్వరగా పూర్తి చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 17:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల పురోగతిని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లాలోని మండలాల వారిగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల దరఖాస్తుల వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ఇందిరమ్మ ఇల్లు అధికారులు, ఎం. పి.డి.ఓ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మానణానికి దరఖాస్తుల వేరిఫికేషన్ పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, మండలాల నుండి ఎం.పి.డి.ఓ ల ద్వారా వచ్చిన దరఖాస్తులను వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఏదైనా మండలాల్లో పెండింగ్ దరఖాస్తులు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టితో త్వరగా పూర్తి చేసి హార్డ్ కాపీలను అందజేయాలని అన్నారు.సింగిల్ పర్సన్, ఒకే ఇంటి నెంబర్ గల లబ్ధిదారుల ధరఖాస్తులను ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఫీల్డ్ వేరిఫికేషన్ చేసి లబ్ధిదారులను, వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. 60 సంవత్సరాల పై బడిన లబ్ధిదారుల దరఖాస్తుల వేరిఫికేషన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి లెవల్లో దరఖాస్తుల వేరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మునిసిపల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీగా దరఖాస్తులను వేరిఫికేషన్ చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య మరియు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టు శంకర్ తండ్రి గట్టు బిక్షపతి మరియు మజ్జిగ రాంబాబు తండ్రి మజ్జిగ నర్సయ్య మరియు కదిరే గౌరమ్మ మరియు కల్వల నరేష్ ఇటీవల మరణించడం జరిగింది.వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అలాగే ఇటీవల గాయపడిన బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ తండ్రి కందడి నర్సిరెడ్డిని మరియు పార్టీ నాయకులు గట్టు అశోక్ ని పరామర్శించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,స్థానిక తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోరే బిక్షపతి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, కొరటికల్ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్,నాయకులు ఎలిమినేటి యెలేందర్,బూడిద వెంకన్న,హైమద్,కదిరే నవీన్ గడ్డం సతీష్,పంజాల రాజు,ఎలిమినేటి మచ్చగిరి,లోడి ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే 17:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పెద్ద తండా గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని , తూకం వేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా లారీల ధ్వారా మిల్లర్లకు సరఫరా చేయాలనీ , రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా మా దృష్టికి గాని సంబంధిత అధికారులకు గాని తెలియజేయాలనీ చెప్పటం జరిగింది.

## కళ్యెం బిక్షపతిని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్యెం బిక్షపతికి హార్ట్ ఆపరేషన్ అయినందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాజపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేమీలే మహేందర్ గౌడ్,యుత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్ , డైరెక్టర్ బాల్ రాజు గౌడ్, కళ్యెం పాండు, గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, బసవరాజు గౌడ్ , ఐరన్ నవీన్ కుమార్, టౌన్ అధ్యక్షులు కాకల్ల సుధాకర్, కోల్లురీ శ్రవణ్ కుమార్, హరిబాబు, గాంధాల సిద్ధులు, ఇంజ శ్రీరాములు ,పెంట దామోదర్, వట్టిపల్లి పోచయ్య, కళ్యెం యాదగిరి,తదితర నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణ వారిచే ఉసిరి మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య




**తొలి అక్షరం/నెక్కొండ మే 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నెక్కొండ పట్టణం మహేశ్వరి గార్డెన్ లో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వారిచే వన ప్రేమికుడు సమ్మయ్య ఉసిరి మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు వన ప్రేమికుడు అనే సమ్మయ్య ఇతరులతో మొక్కలు నాటించడం తను నాటడం వాటిని సంరక్షించడం ఇతను చేసే సామాజిక సేవ భవిష్యత్తు తరాలకు గొప్ప వరం అన్నారు. వనమోత్సవం పురస్కరించుకొని ఇతనిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఇతని సేవలు దేశానికి ఆదర్శనీయమని సమ్మయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనును సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసానికి వీచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్నని శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ ఆహ్వానం పలకడం జరిగింది.

## రామ భక్త హనుమాన్‌కి ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/కొత్తగూడ మే 17:** కొత్తగూడ మండల కేంద్రంలోని ఓటాయి గ్రామంలో శ్రీరామ మందిరంలో హనుమాన్ విగ్రహానికి శనివారం రోజున మాల ధారణ చేసిన హనుమాన్ స్వాములు చివరి శనివారం కావడంతో హనుమాన్ గుడిని పూలతో అలంకరించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో తమలపాకుల దండను సమర్పించి సింధూరంతో, తమలపాకులతో హనుమంతునికి అష్టోత్తర శతనామ పూజలు జరిపించారు.హనుమకు ప్రీతికరం అయినటువంటి తీరొక్క పండ్లను అరటిపండ్లు,మామిడి, సమర్పించారు.అలాగే వడపప్పు, పానకం హనుమకు నివేదించారు. ఇంకా హనుమంతునికి ఎంతో ఇష్టమైన వడమాల, అప్పాల మాల, శాస్త్ర వచనం, బెల్లం, శనగలు,బొంది లడ్డు కూడా హనుమంతునికి ప్రీతికరమైన ప్రసాదాలు సమర్పించారు. అలాగే ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 17:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన మంగళపల్లి వెంకట నర్సిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## వేముల శంకర్ రెడ్డి దశదినకర్మకు హాజరై చిత్ర పటానికి ఘన నివాళులు

### - అర్పించిన పిర్జాదిగూడ కార్పొరేటర్ ఎంపలా అనంతరెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన వేముల శంకర్ రెడ్డి గుండెపోటుతో మరణించడం జరిగింది. శనివారం రోజున దశదినకర్మ కార్యక్రమం నాగిరెడ్డిపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరై నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ కార్పొరేటర్ ఎంపలా అనంతరెడ్డి,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి,డాక్టర్ మోతిలాల్, కృష్ణారెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి, సంగారెడ్డి, ఉప్పల్ డిపో సాయి కృష్ణ ఎలక్ట్రికల్స్ అనంతుల వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.



## యామాన్ పల్లి అంగన్వాడి సెంటర్లో పాఠశాల సంసిద్ధత మేళ



**తొలి అక్షరం/మహాముత్తారం,మే17 :** మహాముత్తారం మండలంలోని యామనపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళ నిర్వహించారు. పిల్లల అభివృద్ధి గురించి తల్లుల ముందే పిల్లలతో ఆక్టివిటీస్ చేయిస్తూ చూపించారు. దీని ద్వారా పిల్లలకు ఆటపాటలు, విద్య నేర్పించవచ్చని అన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం పట్ల మంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఎన్జీవో కోఆర్డినేటర్ జి. సమ్మయ్య, అంగన్వాడీలు కుమ్మరి భాగ్య, రత్నం భద్రమ్మ, జాడి రాజేశ్వరి, ఆయాలు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



**తొలి అక్షరం/మంథని, మే 17 :** మండలం కేంద్రంలో పటేల్ ఐ కేర్ మంథని సహకారంతో పటేల్ ఐ కేర్ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు, మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న, శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, సహాయ చారిటీ చైర్మన్ మెడగొని వెంకటేష్, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా పెట్టిన కేసును కొట్టేసిన నాంపల్లి కోర్టు



**తొలి అక్షరం/మంథని: మే17:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 2017 లో పెద్దపెల్లి జిల్లా రాఘవపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రజలు, రైతుల పక్షాన పరిహారం కోసం పోరాడిన సందర్భంగా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా బసంత్ నగర్ పోలీసు స్టేషన్ లో పెట్టిన అక్రమ కేసులో విచారణలో భాగంగా శనివారం రోజున నాంపల్లి కోర్టులో విచారణ జరిపిన అనంతరం కేసును కొట్టివేయడం జరిగింది.అనంతరం రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ తీర్పుతో రాజ్యాంగ,న్యాయ వ్యవస్థలపై నమ్మకం బలపడిందని మంత్రి చెప్పారు. అప్పట్లో అన్నదాతలకు మద్దతుగా నిరసన చేసినందుకు 12 మందిపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తుందన్నారు.నాంపల్లి కోర్టులో ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అన్నయ్య గౌడ్,టి జి ఇఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచె, పట్టణ అధ్యక్షుడు పోలు శివ,సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతను నివారించి కొనుగోలును పూర్తి చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి
- సిరిపురం దాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**తొలి అక్షరం/రామన్నపేట మే 17:** దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతను నివారించి కొనుగోలును వేగవంతం చేసి పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ సిరిపురం కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగుల కొరతతో రెండు రోజులు కాంటాలు ఆగాయని దీని మూలంగా హమాలీలు కూడా పని దొరకక ఖాళీగా ఉండాల్సివాస్తుందని అన్నారు. 10వేల గన్నీ బ్యాగులు కావాలంటే కేవలం 5వేల బ్యాగులు మాత్రమే పంపుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో పట్టాల కిరాయి పెరిగి, వర్షాలకు దాన్యం నానీ రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రానికి ఒకే లారీ రావడంతో కొనుగోలు ఆలస్యమవుతుందని అదనంగా లారీ పంపి మార్కెట్ అయిపోయిన దగ్గర హమాలీలనుదాన్యం నిల్వ ఉన్న దగ్గర ఉపయోగించుకోవాలని నిర్వాహకులను కోరారు. లోడ్ చేసిన లారీని 12గంటల్లో అన్లోడ్ చేసి కాంటా పడిన రైతులకు 48 గంటల్లో ఖాతాల్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం మార్పులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పై అధికారులు దృష్టిలో పెట్టుకొని కొనుగోలును వేగవంతం చేసి,పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి.మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్,రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, దోమలపల్లి నర్సింహా, దాడి మల్లారెడ్డి, కునూరు గణేష్, బైరెడ్డి మల్లారెడ్డి, అంబటి యాదిరెడ్డి, మార్త భూపాల్, రైతు ఎగ్గే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తపోటు అవగాహన కార్యక్రమాలు






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 17:** శనివారం నుండి నెల రోజుల పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో,అన్ని గ్రామాలలో రక్త పోటు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.ప్రపంచ రక్తపోటు దినోత్సవంను పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం "మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి" అనగా క్రమం తప్పకుండా రక్తపోటు తనిఖీల ప్రాముఖ్యత, ఆరోగ్యంపై రక్తపోటు ప్రభావం, నివారణ, గుర్తింపు,చికిత్స పాత్ర గురించి క్షేత్ర స్థాయి లో పని చేసే ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దీని కొరకై అన్నీశాఖలు, మీడియా మరియు స్వచ్ఛంద సేవా బృందాలు సమన్వయము చేసుకొని అవగాహనను ప్రోత్సహించడానికి సహకరిస్తాయని పేర్కొన్నారు. అధిక రక్తపోటుప్రభావం వలన గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు మూత్రపిండాల వైఫల్యానికి ప్రధాన కారణం కావొచ్చు అన్నారు.ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రక్తపోటు నియంత్రించడానికీ జీవన శైలిలో మార్పులు అనగా వాకింగ్, సైక్లింగ్, రన్నింగ్, యోగ మొదలైనవి ప్రతిరోజు చేయడం , వ్యాయామం చేయడం, అధిక బరువు ఉన్న సందర్భంలో బరువు తగ్గడం, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, చక్కెరను తగ్గించడం , ఆహారంలో ఎక్కువ పొటాషియం మరియు తక్కువ సోడియం తీసుకోవడం, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారించడం మద్యపానానికి దూరంగా ఉండటం ధూమపానం మరియు అధిక ఒత్తిడిని తగ్గించడం మంచి ప్రశాంతమైన నిద్రను పోవడం వెల్లుల్లి లేదా వెల్లుల్లి సారం సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకోవడం తగినంత ఆరోగ్యకరమైన అధిక ప్రోటీన్ ఆహారాలు తీసుకోవడం, కెఫిన్ తగ్గించడం లాంటివి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య' విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, పురుషోత్తం,శారద, గీత, హెచ్ఈఓ లు రామకృష్ణ, కేవెల్ఎన్ స్వామి, లోక్య ఎన్హెచ్ఎం డిపిఓ నీలోహన, నీలిమశ్వేత, అశోక్, అరుణ్,మనోహర్, సౌమిత్, రాజ్ కుమార్,వసంత, త్రివేణి, సిహెచ్ఓ రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- బహుజన మేధావి.... డాక్టర్ వివేక్




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 17:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ధాన్యం సెంటర్లో వరి ధాన్యం తడిసి ముద్దయింది వెంటనే ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని బహుజన మేధావి డాక్టర్ వివేక్,ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ.. ఎలాంటి బే షరతులు లేకుండా తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులు అందుకోవాలని తెలిపారు. తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే వరి ధాన్యం మొలకలు ఏర్పడి, ధాన్యం దుర్వాసన వస్తుందిని. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతులకు నష్టం వాటిల్లి అప్పుల ఊబిలో చికి చివరికి రైతుకు వరిపంటే పురుగుల భూవ్వ అవుతుందని తెలిపారు.

## ఈ పాపం ఎవరిది?

- ఆర్ ఎం బిఏ ఈడి ఆలోచించండి
- ప్రభుత్వం మంచి పనులు చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు?
- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)





**తొలి అక్షరం/రామన్నపేట మే 17:** రామన్నపేట టు కొమ్మగూడెం బై రోడ్డు ఇరువైపులా గుంతలు పడడం జరిగింది ఇండ్లలో ఉన్న వాటర్ వేస్ట్ డ్రైనేజీ వాటర్ టోటల్ రోడ్డుమీదికొచ్చి విపరీతంగా రోడ్ డ్యామేజ్ ఆ వ్వడం జరిగింది దీని తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కి విన్నపించడం జరుగుతుంది వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో మంచి కార్యక్రమాలు చేస్తున్న కొంతమంది అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటూ అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా ప్రభుత్వం ఉంటే ఏంది లేకుంటే ఏంది? అభివృద్ధి అయితే ఏంది కాకుంటే ఏంది అన్నట్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చాలా చెడ్డ పేరు తెస్తున్నారు తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీ వాటర్ ను రోడ్డును తక్షణమే బాగు చేయాలని లేదంటే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని తెలిపినారు

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 17:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి మే - 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే - 2025 ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు (థియరీ) ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో ఏడాది పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరగనున్నాయన్నారు.జిల్లాలో ఏర్పాటు చేసిన (14) పరీక్ష కేంద్రాల్లో (2539) మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, (1594) రెండవ సంవత్సరం విద్యార్థులతో కలిపి మొత్తం (4133) మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని వెల్లడించారు.ఈ మేరకు (14) మంది చీఫ్ సూపరింటెండెంట్లు, (14) మంది డిపార్ట్మెంటల్ అధికారులు, (01) అదనపు చీఫ్ సూపరింటెండెంటు, (01) కస్టోడియన్,(1) ఫ్లయింగ్ స్క్వాడ్, (1) ను నియమించామన్నారు.నిర్దేశించిన మార్గాల ద్వారా ప్రశ్నపత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత నడుమ చేరవేయాలన్నారు.ఆయా పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాలను (సీసీ కెమెరాలు) సరిచూసుకోవాలన్నారు. విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సరిపడా ఔషధ నిల్వలతో కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలో డీ.ఐ.ఈ.ఓ మాధార్, ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ నరేష్, డి.ఎం.హెచ్. ఓ రవి రాథోడ్, మహబూబాబాద్ రూరల్ సి.ఐ పి.సర్వయ్య, జి.సి.జి.డి.ఓ శ్రీరాములు, తొర్రూరు మునిసిపల్ కమిషనర్ శాంతి కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, పోస్టల్ అధికారి గోపీకృష్ణ, ఆర్టీసీ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 17:** శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంక్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని అన్నారు. మండల స్థాయిలో పరిశీలించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు తదుపరి చర్య నిమిత్తం పంపాలని తెలిపారు. అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో బ్యాంకర్లు, ఎంపీడీవోలతో పరిశీలన జరపాలని అన్నారు. పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి జాబితాను అందించాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో వర్గీకరణ సంబరాలు

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి
- ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ఇనుగుర్తి సుధాకర్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 17:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేత్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ చట్ట బద్ధత పొందిన తర్వాత మొదటి సారిగా మహబూబాబాద్ పట్టణానికి విచ్చేసిన పిడమర్తి రవి కి స్వాగతం పలికి మాదిగ నాయకులు ఎస్సీ వర్గీకరణ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదిగ నాయకులు మిఠాయి తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9శాతం మాదిగలకు రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మాదిగల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు అని అన్నారు. దశాబ్దాల తరబడి ఉన్న మాదిగల సమస్యను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరించి మాదిగలకు న్యాయం చేసే విధంగా 9.75% రిజర్వేషన్ కల్పించిన గొప్ప నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. వర్గీకరణ అమలులోకి వచ్చిన సందర్భంగా గ్రామ గ్రామాన మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో వర్గీకరణ బిల్లు ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అదేవిధంగా మంత్రి మండలికి ప్రత్యేక ధన్యవాదాలు అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ నాయకుల,తిప్పర్తి శ్రీధర్,సిరిపురం వీరన్న,రంగన్న,మొలకల నరేష్,పోలేపాక వెంకన్న,పుచ్చకాయల మనోహర్,నాగరాజు, హుస్సేన్,బాబు,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో యువత అభివృద్ధికి మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సేవలు ప్రశంసనీయం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 17:** షాద్ నగర్ ప్రాంతంలో మైక్రోసాఫ్ట్ మరియు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ యూత్ ఉద్యోగ అవకాశాల సృష్టిపై దృష్టి సారించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను యధావిధిగా అమలు చేస్తున్నట్టు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. డేటా సైన్స్ శిక్షణ పూర్తి చేసిన యువతుల, యువకుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో మాట్లాడిన ఆయన నైపుణ్యాభివృద్ధి రంగంలో జరుగుతున్న పురోగతిపై తన సంతోషం వ్యక్తం చేశారు. నైపుణ్యాభివృద్ధి యువత జీవితాలను మార్పు లో కీలకపాత్ర పోషిస్తుంది అని తెలిపారు. ఉచితంగా అందించే డేటా సైన్స్ శిక్షణాల వంటి నిర్ణయాత్మకమైన శిక్షణ కార్యక్రమాల ద్వారా మన యువత తామే ఆత్మనిర్భరులు, ఉద్యోగార్థులు కావడానికి అవసరమైన నైపుణ్యాలు పొందుతున్నారు. ఇలాంటి ప్రతిభావంతమైన కార్యక్రమాలు ఫలితాలను ఇవ్వడం, ప్రాంత అభివృద్ధికి సార్థకంగా సేవ చేయడం గమనించి ఎంతో సంతోషంగా ఉంది అని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ఈ కార్యక్రమం ప్రభుత్వం, ప్రవేట్ సంస్థలు , సామాజిక సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యాన్ని అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీఈవో రేఖ మాట్లాడుతూ.. త్వరితగతంగా అభివృద్ధి చెందుతున్న గ్రామీణ ప్రాంతాలను మేము పరివర్తనలో ఉన్న సముదాయాలుగా పరిగణిస్తాము. ఇలాంటి సముదాయాలకు సాధారణంగా వారి చుట్టూ జరుగుతున్న మార్పులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన మద్దతు లభించదు. అందుకే ఈ మారుతున్న సమాజంలో యువతకు సాంకేతికత మరియు జీవిత నైపుణ్యాలను అందించడంలో, వారు కొత్త సాంకేతిక యుగంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండేలా తయారు చేయడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.మైక్రోసాఫ్ట్ కమ్యూనిటీ అఫైర్స్ లీడ్ శ్రీ చందన మాట్లాడుతూ...ఇంత తక్కువ సమయంలో ప్రతి ఒక్క విద్యార్థి సాధించిన అభివృద్ధి చూసి నాకు అపారమైన గర్వం కలుగుతుంది అని తెలిపారు. కార్యక్రమం నిర్వహించడానికి అవసరమైన సదుపాయాలను సహకారాలను అందించిన షాద్ నగర్ మున్సిపాలిటీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సునీత ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, టౌన్ అధ్యక్షులు చెన్నయ్య, రఘు నాయక్, అగ్గనూరు బస్వం, ప్రవీణ్, రాయికల్ శ్రీనివాస్,తుపాకుల శేఖర్ పాల్గొన్నారు.




# ఎలికట్ట గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

- మహల్ ఎలికట్టలో నూతన గ్రామ కమిటీల ఎన్నిక
- కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ముఖ్య నాయకులు సదర్ శ్రీనివాస్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్ , మే 17:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో ఈరోజు బీసీ సేన మహిళా కమిటీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో ఎలికట్ట గ్రామంలో ఎలుకట్ల గ్రామ కమిటీ ఎన్నిక, మరియు మహల్ ఎలికట్టలో నూతన గ్రామ కమిటీల ఎన్నిక కార్యక్రమం జరిగింది. మహిళలందరికీ మేము ప్రతి గ్రామంలో బీసీ సేన మహిళ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి మహిళలందరూ పాల్గొని బీసీలందరూ ఏకం కావాలని ప్రతి ఒక్కరికి ఎల్లవేళల మేము తోడుంటాము అని జలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ముఖ్య నాయకులు సదర్ శ్రీనివాస్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ మరియు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య ఫరక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి మరియు అధ్యక్షులు మేకల వెంకటేష్ నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింహులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాజిపేట్‌ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్





**తొలి అక్షరం/కాజిపేట్ మే18:** కాజిపేట్ లోని 62వ డివిజన్ సోమిడి, హనుమాన్ నగర్, యాదవ నగర్, ఎస్సీ కాలనీ పరిధిలో 40 లక్షలతో సిసి రోడ్డు మరియు డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, GWMC కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ సోమిడి ప్రజలకు బతుకమ్మ ఆడుకునేందుకు చెరువు పునరుద్దించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు ప్రతి ఏటా బతుకమ్మ పండుగ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళలు సంతోషంగా బతుకమ్మను జరుపుకోవడానికి చెరువును పునరుద్ధరణ కావాల్సిన నిధులు వెంటనే అమలు చేసి వచ్చే బతుకమ్మ నాటికి చెరువు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్గత సిసి రోడ్లు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సోమిడి నుంచి కాజిపేట్ రోడ్డు అసంపూర్తిగా నిలిచిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి మాజీ కార్పొరేటర్లు అశోక్ గుంటి కుమార్ ఆరూరి సాంబయ్య సిరిల్ లారెన్స్, మాచర్ల జయకర్, రఫీ, నీలక్క, బైరబోయిన రమేష్, రజియా, సుధీర్ సుంచు వేణు కాంట్రాక్టర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబైన గుండెపూడి గంగమ్మ తల్లి ఆలయం

- నేడే జలబిందెల కార్యక్రమం

**తొలి అక్షరం/మరిపెడ మే 17:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో 19వ తారీకు సోమవారం నాడు జరిగే గంగమ్మ తల్లి జాతర కోసం గ్రామ యాదవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఇబ్బందులేకుండా అడ్డుగా ఉన్న చెట్లని తొలగించి వెహికల్స్ పార్కింగ్ కోసం విశాలంగా ఉండేలాగా ఏర్పాటు చేశారు రెండు ఊర్లకి సంబంధించిన దేవాలయం కాబట్టి జనాలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని వారికి కావలసిన కరెంటు తదితర సదుపాయాలన్నింటిని ఏర్పాటు చేశారు కోరిన కోరికలు తీర్చే తల్లిగా చాలా మహిమ గలిగిన గంగమ్మ జాతర 18 19 20 మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది ఆదివారం నాడు జలబిందెల కార్యక్రమం ఉంటుంది సోమవారం నాడు గంపలతో గంగమ్మ గుడి దగ్గర పూజలు ఉంటాయి మంగళవారం నాడు పట్నం వేస్తారు కాబట్టి భక్తులంతా వచ్చి ఇట్టి జాతరను విజయవంతం చేసి ఆ తల్లి కృపకు పాత్రులు కావాలి అని కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు



# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: గద్వాల అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు



**తొలి అక్షరం/గద్వాల ప్రతినీది మే 17 :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని గద్వాల అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఆయన ఛాంబర్లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 22 నుంచి 29 వరకు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9:00 నుంచి 12:00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు 2వ సంవత్సరం పరీక్షలు ఉంటాయన్నారు

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : గద్వాల కలెక్టర్ సంతోష్



**తొలి అక్షరం/గద్వాల మే 17:** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గద్వాల కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 5 రోజుల జిల్లాస్థాయి సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం 2025లో పాల్గొన్నారు. ఉపాధ్యా యులు నిత్య విద్యార్థిగా తమను తాము అభివృద్ధి చేసుకుంటూ భోధన చేస్తేనే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందన్నారు

# గద్వాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ




**తొలి అక్షరం/గద్వాల మే 17:** గద్వాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో కేఎల్ గ్రూప్ వారి ఎస్ కే సేఫ్టీ వింగ్ వారు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ పాసైన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 91105 23925 ఫోన్నంబర్లో సంప్రదించాలని సూచించారు.

# పెద్దకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తొలి అక్షరం/మహా ముత్తారం, మే 17 :** మండలం బోర్ల గూడెం లో ఈరోజు మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, మహా ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామానికి చెందిన కోడారి పోసక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈరోజు వారి దినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి మండల మహిళా అధ్యక్షురాలు ధరం సోత్ సుజాత, బి సి సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, నాయకులు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్, విన్నపురెడ్డి సాంబశివారెడ్డి, పర్ష వేణి సమ్మయ్య అంతటిరవి, సంపత్,గుండాల మహేందర్, పులియాల సంజీవ్, పాల్గొన్నారు.



# మాట నిలబెట్టుకున్న ప్రధానోపాధ్యాయులు

**- విమాన ప్రయాణానికి బయల్దేరిన విద్యార్థినులు..**




**తొలి అక్షరం/రామగిరి:** రామగిరి మండలం బేగంపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 26 2025 న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వేదికపై ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్ విద్యార్థులకు మీరు ఈ 10 వ తరగతి లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తే విమాన ప్రయాణ అవకాశాన్ని కల్పిస్తానని చెప్పడం జరిగింది.అందుకు గాను విద్యార్థులు చదివారు. అందులో ఇద్దరు మాత్రమే అత్యధిక మార్కులుతెచ్చుకున్నారు. అది కూడా అమ్మాయిలు,వారు కూడా నిస్సహాయ స్థితిలో ఉండ దం గమనార్హం.కూలీ పనిచేస్తేనే కుటుంబం గడిచే వారిది.తాపీ మేస్త్రి కూతురు పాగాల రసిత (558),కూలీ పనిచేసే కూతురు శ్రీమంతుల లోహిత(557) అత్యధిక మార్కులు సాధించారు. అనుకున్న మాట ప్రకారం వారిని విమాన ప్రయాణం ద్వారా వైజాగ్ ప్రయాణానికి తీసుకెళు న్న బేగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్.నేను చెప్పిన మాటను ఛాలెంజ్ గా తీసుకుని చదివి వీరు అత్యధిక మార్కులు తెచ్చుకోవడం నాకు చాలా గర్వంగా,చాలా సంతోషంగా ఉందని చెప్పారు.పిల్లల తల్లిదండ్రులు,దాసరి రవి, గ్రామస్తులు, ప్రధా నోపాధ్యాయులైన రామ్ కిషన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సబ్సిడీపై జీలుగు విత్తనాలు



**తొలి అక్షరం/మంథని మే 17:** రైతులు వ్యవసాయ క్షేత్రంలో సబ్సిడీ పై వచ్చే జీలుగా పచ్చిరొట్ట విత్తనాలను తీసుకొని తమ పొలాల్లో వేసుకొగలరని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ శనివారం రోజున తెలిపారు.మంథని రైతు సేవ కేంద్రం లో 30 కిలోల జీలగ విత్తనాల బస్తాలు అందుబాటులో ఉన్నాయని కిలో జిలుగులు మొత్తం 142.5 రూపాయలు ప్రభుత్వం 50% సబ్సిడీ పోను71.25 రూపాయలు రైతు చెల్లించవలసి ఉంటుందన్నారు. కాబట్టి 30 కేజీల బస్తాకి రూ. 2137.50 రూపాయలు రైతు చెల్లించాలని రెండున్నర ఎకరాలకు 30 కిలోల బస్తా సరిపోతుందని మరింత సమాచారం కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జాతీయ లోకాదాలత్‌ను జయప్రదం చేయండి

**- ఎక్కువ కేసులు పరిష్కరించి జిల్లా మొదటి స్థానంలో నిలుద్దాం. జడ్జి జోష్ణ దేవి**

**తొలి అక్షరం/పత్తికొండ మే 17:-**జూలై 5వ తేదీ నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా న్యాయవాదులం దరూ కృషి చేయాలని పత్తికొండ జెసిజె కోర్టు జడ్జి జోష్ణ దేవి అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ కోర్టులో ఆమె న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ కాబడే, పరిష్కార దశలో గుండె కేసులు, భూ వివాదాలు, బ్యాంకు కేసులు తదితర వాటిని ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని కోరారు.న్యావాదులు తమ కక్షిదారులకు ఒప్పించి ఎక్కువ కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకునేలా చూడాలన్నారు. ఎక్కువ కేసులు పరిష్కారం చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచేందుకు అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు, ట్రెజరర్ సూరజ్ నబి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల ఐక్యతనే కార్మికుల సమస్యలకు పరిష్కారానికి మార్గం

**● టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ● కమిషనర్‌కీ వినతిపత్రం ఇచ్చిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టియుసి అధ్యక్షులు పడిగెల ప్రదీప్**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే17:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు,ఎన్ ఎమ్ ఆర్ కార్మికుల ఇబ్బందులు వారి యొక్క సమస్యలపై మున్సిపల్ కమిషనర్ రామలింగంని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి కమిషనర్ ఛాంబర్ లో కార్మికులు పడుతున్న ఇబ్బందులు మరియు సమస్యలను ఒక్కొక్కటిగా కమీషనర్ కి వివరించడం జరిగింది. 1,మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులకు, ఎన్ఎంఆర్ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోనే జీతాలు ఇప్పించాలి. 2, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు కొందరు పారిశు ద్ధ్య వాహనాలకు డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారికి కామాటి కార్మికుని జీవితమే ఇవ్వడం జరుగుతుంది. వారికి డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్న వారికి డ్రైవర్ జీతం ఇప్పించాలి. 3,ప్రతి మూడు నెలలకు ఒక్కసారి పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె సానిటేషన్ మరియు ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి బట్టలు తువాలలను ఇప్పించాలి. 4,గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సబ్బులు, కొబ్బరినూనె సానిటేషన్ మరియు బట్టలు తువాలలు వెంటనే ఇప్పించాలి. 5,చెత్త సేకరణ చేసే ఆటోల సంబంధించి కోలమానం చేసే ప్రక్రియ కార్మికులపై భారం మోపకుండా కోలమానం (కాంట) మున్సిపల్ నుండే చేయించాలి. 6,మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులకు అందరికీ ఉద్యోగ ఆరోగ్య భద్రతను కల్పించాలి. 7,మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల అందరికీ ఐడెంటి కార్డులను ఇప్పించాలి. 8,ఎన్ ఎం ఆర్ మరియు పారిశుద్ధ కార్మికులకు సెలవు దినం ప్రకటించాలి. కార్మికుల యొక్క హక్కులను కాలర్ వస్తే కార్మికుల పక్షాన ఉద్యమిస్తాము అని తెలుపడం జరిగింది. పైన తెలిపిన సమస్యలన్నీ కమిషనర్ స్థానుకూలంగా స్పందించి రానున్న పది రోజులలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఎ నెంబర్ కార్మికులకు మార్చి నెలలకు సంబంధించి జీతం వచ్చే విధంగా మరియు సభ్యులు కొబ్బరినూనె బట్టలు ఇప్పిస్తానని మరియు కార్మికులకు అందరికీ ఐడెంటి కార్డులను వెంటనే అందించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల బాలరాజ్, దాసరి మధు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఉమేష్, సురేష్, రాజేష్, నరేందర్, శ్రీధర్, శివకుమార్ ,లింగం, నరసింహ ,మల్లికార్జున్, సుధాకర్, శర్మాజీ ,హేమంత్, రేణుక, నిర్మల, బుజ్జి, చంద్రకళ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా బలం బలగం

**● నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ మే 17:** నా బలం బలగం మీరే అని కార్యకర్తలను ఉద్దేశించి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో నెక్కొండ, చెన్నారావుపేట ఖానాపూర్, మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థల ఎన్నికల విస్తృత సాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశాంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో ఇంకా బలంగా ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ,రాబోయే స్థానిక సంస్థల్లో ప్రతిపక్ష పార్టీలకు అవకాశం లేకుండా క్లీన్ చేయాలని అందుకోసం ప్రతి కార్యకర్త విశేష కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి ప్రజాహిత కార్యక్రమాలని ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న మోసపూరిత తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ప్రజల చేత ఖండించాల్సిన అవసరం ఉంది అన్నారు. నిజమైన కార్యకర్తలు పార్టీ కోసం పని చేసే వారిని, పార్టీ గుర్తుంచుకొని వారికి సంచిత అవకాశం స్థానం ఇస్తుందని కార్యకర్తల సేవలను విస్మరించిన నాడు నాయకులే కాని పార్టీలకే కానీ మనుగడ ఉండదని ఆయన గుర్తు చేశారు. నా బలం బలగం మీరే నని ఆయన అన్నారు. ఆనాడు పార్టీలోని కొందరు చేసిన తప్పిదం వల్ల పార్టీ టికెట్ రాకుండా చేసారు .అయినా స్వతంత్ర అభ్యర్థిగా మీరందరూ నన్ను గెలిపించారు ,,.నేడు పార్టీ శాసనసభ్యుడిగా గెలిపించారు. ఇదంతా మీ అందరి ఆశీర్వాదంతోనే జరిగిందని అందుకే నా బలం బలగం మీరే అని ఆయన మరో మారు గుర్తు చేశారు. మీకోసం నేను అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ శ్రేణులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. టిపిసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ , మేడి రవిచంద్ర,, జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, లు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకులు దొంతి మాధవరెడ్డి అని మాధవ రెడ్డి ని పార్టీ ఆయన సేవలను గుర్తించి సముచిత స్థానం ఇస్తుందని కార్యకర్తలకు శుభవార్తను ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పదవుల్లో ఉన్న నేతలు అభ్యర్థులను వందకు వందశాతం ఏకాదభిప్రాయంతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని నేతలు అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,నెక్కొండ, నర్సంపేట ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ నెక్కొండ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, గోపాల్ నాయక్ హరిబాబు, రమణారెడ్డి నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మూడు మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అప్పులు పెరిగే చట్టాలను వెంటనే ఊపసంరించుకోవాలి..

**● అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్..**





**తొలి అక్షరం/నెల్లికుదురు,మే 17:** రోజు రోజుకు వ్యవసాయ రంగంలో అన్నదాతల అప్పులు పెరిగిపోయే చట్టాలను వెంటనే ఊప సంహరించుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేశారు.శనివారం అఖిల భారత రైతు కూలీ సంఘం తొర్రూరు పెద్ద వంగర నెల్లికుదురు మండలాల సంయుక్త నిర్మాణ జనరల్ బాడీ నెల్లికుదురు మండల కేంద్రంలో నిర్వహించగా,ఈ సమావేశంలో ముఖ్య వక్తలుగా అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండారు ఐలయ్య,గుజ్జు దేవేందర్ సయుక్తంగా పాల్గొని మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తూ అన్నదాతల ఆదాయం తగ్గుతూ అప్పులు పెరిగి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు నాలుగు లక్షలకు చేరుకొని ఇంకా కొనసాగుతు న్నాయని మోడీ పాలనలో 2014 నుండి 2024వరకు గడిచిన 10 సంవత్సరాలలో రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని,వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం నెలకు 10,218 కాగా అందులో వ్యవసాయ పంటల నుండి 3,798 వస్తున్నది అంటే రోజురోజుకు ఐదుగురు కుటుంబ సభ్యులకు సగటున 27 రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని 2019లో జరిగిన 77 వ జాతీయ నమూనా సర్వే నివేదిక పేర్కొన్నదన్నారు. నేటికీ పదివేల ఆదాయం కూడా రాని కుటుంబాలు 87% ఉన్నాయని ఐదు ఎకరాల లోపు వ్యవసాయ కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రపంచ బ్యాంకు ప్రామాణికత ప్రకారం రోజురోజుకు 2.15 డాలర్లు అంటే నెలకు పదివేల లోపు ఉన్న వారంతా దరిద్రరేఖకు దిగువ ఉన్నవారేనని, రైతాంగంలో 87% మంది దారిద్రంలో మగ్గుతు న్నారని ఈదుస్థితికి ప్రభుత్వ విదానాలే ప్రధాన కారణమని వ్యవసాయ రంగం పట్ల పక్షపాతం వివక్షత కొనసాగు తుందన్నారు. రైతాంగానికి వ్యవసాయ రంగం లాభసాటిగా లేనందున వ్యవసాయం విడిచి తక్కువ వేతనాలకు పరిశ్రమలకు వెళుతున్నారని ప్రపంచ బ్యాంకు ప్రపంచ వాణిజ్య సంస్థల విధానాలు కార్పొరేట్ల బహు ళజాతి కంపెనీల ప్రాబల్యం దోపిడిని పెంచేశయని ఆ విధానాలు వ్యవసాయాన్ని బలిపెట్టి కార్పొరేట్లకు ఆదాయం పెంచే విధానాలను పాలకవర్గాలు అనుసరిస్తుండడం ఆందోళన కలిగిస్తు న్నాయన్నారు. రైతులకు సుదీర్ఘకాలంగా మద్దతు ధర లభించడం లేదని పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులకు వచ్చే ఆదాయానికి పొంతన ఉండటం లేదని ఉత్పత్తి ఖర్చులకు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు పెరగడం లేదని ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సి2 పం 50గా కాకుండా భూమి మునభా, వ్యవసాయ అభివృద్ధికి చేసిన పెట్టుబడిని మినహించి ధర నిర్ణయిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలు ప్రతిపాదించిన ధరలను పక్కనపెట్టి మోడీ ప్రభుత్వం ధరలను నిర్ణయిస్తుందని ఇదీ రైతులకు గిట్టుబాటు ధరగా ఉండడం లేదని ఉత్పత్తి ఖర్చులు అంచనా వేసే విధానం లోపభూయిష్టంగా ఉందని కనీస మద్దతు ధర ఎం ఎస్ పి కి చట్టబద్ధత పై తప్పుడు వాదన లు వినిపిస్తున్నదని రైతుల ఆదాయాన్ని దెబ్బతీ స్తున్నదని ఎంఎస్పీకి గ్యారెంటీ చట్టం తెస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని వాదించే వారు గత పది సంవత్సరాలలో కార్పొరేట్లకు మాఫీ చేసిన 14.63 లక్షల కోట్ల గురించి ఎందుకు మాట్లాడాలేరని వ వారన్నారు. 2019 నుండి కార్పొరేట్లకు ఏడాదికి ఇస్తున్న పన్ను రాయితీ 1.5 లక్షల కోట్లను ఎందుకు దాటవేస్తున్నారని వారు ప్రశ్నించారు. అడ్డగోలుగా పన్నులు పేంచి ధరలు పెంచితే దానిపై ఎందుకు నోరు మెదపరని వారు ప్రశ్నించారు. దేశ జిడిపికి 16% అంటే 70 లక్షల కోట్లు అందించే అన్నదాతలకు దానిలో కనీసం నాలుగోవంతు కూడా వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకొనుటకు పాలకవర్గాల కార్పొరేట్ల అనుకూల విధానాలను తిప్పి సమయం ఆసన్నమైనదనన్నారు. దేశవ్యాప్తంగా బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న. అఖిల భారత రైతు కూలీ సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఇరుగు నాగన్న, డివిజన్ నాయకులు అనిల్, నక్క యాకన్న, ఎస్ కే సాజన్, గొర్రె వెంకన్న, ఆకుతోట ఉప్పలయ్య, పల్లె రమేష్ దొనికి రాములు ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్కే విల్లాస్‌లో ఎన్నికలు ఏకగ్రీవం

**● సీఎస్కే విల్లాస్ నూతన అధ్యక్షునిగా బంటారం మహేష్ గౌడ్ ● ఉపాధ్యక్షులుగా ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, బి శ్రీకాంత్ రెడ్డి, మ్యాన అరుణ, కే భాగ్యలక్ష్మి ● ప్రధాన కార్యదర్శిగా బిఎల్ వి ప్రసన్నకుమార్**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే17:** సీఎస్కే విల్లాస్ కు సంబంధించి గత ఎలక్షన్లలో మూడు ప్యానెల్ లు పోటీ చేయగా గెలిచిన అభ్యర్థుల పదవీకాలం 18 ఏప్రిల్ 2025 తో పూర్తి కావడంతో తిరిగి ఎలక్షన్లు జరపాల్సిన సమయం ఆసన్నం కావడంతో, అనుకూల, ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, వ్యక్తుల మధ్య వివాదాలు, విభేదాలు రాకుండా ఉండాలనే సదుద్దేశంతో, కాలనీ అభివృద్దే ధ్యేయంగా, రెండు ప్యానల్ లకు సంబంధించిన వ్యక్తులు, మూడో ప్యానెల్ సంబంధించిన కొంతమంది పెద్ద మనుషులు, కొంతమంది కాలనీకి సంబంధించిన వ్యక్తుల విపరీత ధోరణికి విరుద్ధంగా ఎన్నికలను బహిష్కరించి అభ్యర్థుల ఎంపికను ఏకగ్రీవం చేశారు. ఈ సందర్భంగా కాలనీ గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య మరియు సలహాదారుల కమిటీ సభ్యులైన హరి భూషణ్ పటేల్, దాస చంద్రశేఖర్, గంజి మనోహర్, డి. వెంకటయ్య యాదవ్, దిడ్డి గోపాల్ నారాయణ, నాగిళ్ళ కుమార్, నాగిళ్ల ప్రభాకర్, డాక్టర్ శివానంద్, డాక్టర్ చందులాల్ రాథోడ్ లు నూతన కమిటీ తీర్మానం ప్రతిపాదన చేసి నూతన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిలో సీఎస్కే విల్లాస్ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, బి శ్రీకాంత్ రెడ్డి, మ్యాన అరుణ, కే భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా బీఎల్వి ప్రసన్నకుమార్, కోశాధికారిగా మ్యాన బాలకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పర్వతాపురం బిక్షపతి, ఎక్ బోటే దత్తాత్రేయ, నాగిళ్ల కిషోర్, ప్రశాంత్, రాఘవేందర్ రెడ్డి, డి సునీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ మహేష్, ఇ. నరేందర్, రవి వర్మ, కె నరేందర్, పి లక్ష్మి, విజయలక్ష్మి రామ సుబ్బారావు, సుభాషిని, వినయ్, వేముల సందీప్ గౌడ్, జ్ఞానేశ్వర్, పరంధాములు గౌడ్, మురళీకృష్ణ, సింగారం నరేష్, ఏ రాజు, న్యాయ సలహాదారులుగా మణికొండ విజయ్ కుమార్, ఇంజమూరి నర్సింలు, జమాల్పూర్ హరికిషన్, హరీష్ కనికే, మీడియా ఇన్చార్జిలుగా బంటారం రాఘవేంద్ర గౌడ్, పోలేపల్లి సందీప్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలు ఏకగ్రీవం జరిగినందుకు, నూతన అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక సాఫీగా జరిగినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి కాలనీ వాసులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య మాట్లాడుతూ...ఎన్నికలు ఏకగ్రీవం కావడం చాలా సంతోషంగా ఉందని, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీలకతీతంగా ఏర్పాటైన నూతన కమిటీ సీఎస్కే విల్లా సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం పాటుపడాలని, అన్ని సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు దిశగా పూర్తి ప్రయత్నం చేయాలని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అందరినీ కలుపుకొని పోవాలని, ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని, అందరూ కలిసికట్టు నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని, అభివృద్ధి కార్యక్రమాల కొరకై కమిటీ నడుం బిగించి ముందుకు నడవాలని కమిటీ సభ్యులను కోరుతూ, ఎన్నికలు ఏకగ్రీవం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన సీఎస్కే విల్లాస్ అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను ఉంచినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, కాలనీలో అందరినీ కలుపుకొని పోయి, ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి నిరంతరం కాలనీ అభివృద్ధి కోసమే పాటుపడ తానని, కాలనీ అభివృద్ధి కు తాను ముందుండి పాటుపడతానని, ఎలాంటి పక్షపాత ధోరణికి తావివ్వకుండా, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరి నిర్ణయమే తన నిర్ణయంగా భావిస్తానని, అందరి ఆకాంక్షల మేరకే కాలనీ అభ్యున్నతికై పూర్తిగా పాటుపడి సహాయ సహకారాలు అందించి, అందరి మన్ననలు పొందే విధంగా పనిచేస్తానని ఎన్నికలను ఏకగ్రీవం చేసినందుకు కమిటీ సభ్యులకు, అడ్వైజర్ కమిటీకి, ముఖ్యంగా కాలనీవాసులకు, విల్లాల యజమానులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే పోస్టులు ఊడతాయి..

**● ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించినజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/నెల్లికుదురు,మే 17:** ధాన్యం కొనుగోలు, రవాణా చేయు సందర్భంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే పోస్టులు ఊడుతాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. శనివారం మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలన్నారు. నెల్లికుదురు మండలంలోని నెల్లికుదురు, మదనతుర్తి, ఎర్రబెల్లి గూడెం,కాచికల్ వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించారు .ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించి. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చూచించాలన్నారు. వాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కోరారు.ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యంలో సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు, ధాన్యం కొనుగోళు ,, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్, ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు,గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు , తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు,క్లస్టర్ అధికారులు, తహసిల్దార్లు సంబంధిత కేంద్రాల వద్ద ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, సందర్శిస్తూ డిమాండ్ కనుగుణంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, వేసవి తీవ్రత నేపథ్యంలో కేంద్రాల వద్ద త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, వైద్య సౌకర్యాలు ఓ ఆర్ ఎస్, తదితర మందులను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు,అనంతరం ఎర్రబెల్లి గూడెం సబ్ సెంటర్ ని తనిఖీ చేశారు. సబ్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, తనిఖీ చేసి ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ , మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఎండ తీవ్రత వడగాలుల పై అవగాహన కల్పించాలని సూచించారు,జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) , కె.వీరబ్రహ్మచారి, ధాన్యం కొనుగోళ్లపై అందుబాటులో ఉంటారని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఈ సమస్యలు వచ్చిన వెంటనే సంప్రదించాలని ఆయన కోరారు,ఈ సంధర్భనలో నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న, స్థానిక తహసిల్దార్ కె.రాజు, రైతులు తదితరులు ఉన్నారు.

# పాక్‌కు గూఢచర్య సేవలు


**● యూట్యూబర్ సహా ఆరుగురి అరెస్ట్**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 17:** ఇంటిదొంగలు పట్టుబడ్డారు. గూఢచర్యం కేసులో యూట్యూబర్ అరెస్ట్ అయ్యారు. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడించారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, -టె-లిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు- చెప్పారు. భారత్‌కు వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అహ్సాన్ సూచన మేరకు ఆమె.. అలీ అహ్సాన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు- తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు.కాగా.. అరెస్టయిన వారిలో పటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ధిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ (శీషశ)కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు- అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు- తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడని తెలుస్తోంది.



# స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**● సాంకేతికతతో రైతులు అభివృద్ధి చెందాలి ● ఇద్దరు రైతులకు కిసాన్ డ్రోన్‌లను అందచేసిన ముఖ్యమంత్రి**



**తొలి అక్షరం/కర్నూలు 17:-** స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలనీ అందుకు ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను స్వచ్ఛంగా శుభ్రతగా ఉంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జిల్లా లో పర్యటనలో భాగంగా ఆయన ఉదయం ఎయిర్ పోర్టుకు చేరుకోగానే ఆయనకు నాయకులు అధికారులు స్వాగతం పలికారు. సి క్యాంప్లో ఏర్పాటుచేసిన స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా రైతు బజార్ ను పరిశీలించారు. అక్కడ కూరగాయల వ్యాపారులతో ముచ్చటించి కూరగాయలు కొనుగోలు చేశారు.రైతు బజార్లో స్వచ్ఛత కోసం పాటుపడుతున్న కార్మికులతో మాట్లాడారు. అక్కడ మొక్క నాటి స్వచ్ఛతకు పాటుపడాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకున్నారు. అక్కడ చంద్రబాబునాయుడు మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో వస్తున్న అనేక మార్పులను దృష్టిలో పెట్టుకొని రైతులు ముందుకు సాగాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి చెందాలని రైతులను కోరారు. నేటి కాలంలో ఎన్నో రకాల సాంకేతిక వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయని, వాటి ఆధారంగా పంటల సాగు మందుల పిచికారి తదితర వాటిని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇద్దరు రైతులకు కిసాన్ డ్రోన్ లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందచేశారు. కర్నూలు నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ప్రజా వేదిక కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ – కిసాన్ డ్రోన్స్ స్టాల్, లను, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, స్టాల్, ఎకో సైన్, హిందుస్థాన్ రీసైక్లింగ్ హబ్, నానో బబుల్ మిషన్ పరిశీలించారు. ముఖ్యమంత్రి వ్యవసాయ యాంత్రీకరణ – కిషన్ డ్రోన్స్ స్టాల్ ను పరిశీలిస్తూ వ్యవసాయంలో డ్రోన్ కిసాన్ డ్రోన్ ను ఉపయోగిస్తున్న కోడుమూరు మండలం కొంగనపాడుకు చెందిన రాఘవేంద్ర గౌడ్ తో మాట్లాడారు. ఎన్ని ఎకరాలలో డ్రోన్ స్ప్రేయింగ్ చేశారు , రైతులకు ఎకరా మీద ఎంత లాభం వస్తుంది, సీజన్ పరంగా ఎంత లాభం వస్తుంది, అని వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ అంశం మీద ఒక ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. ఇంకా ఎక్కువ మంది రైతులకు డ్రోన్ లను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర స్టాల్ ను పరిశీలిస్తూ నెలవారీగా కార్యక్రమాల నిర్వహణ బోర్డు ను పరిశీలించారు. రీసైక్లింగ్ కంపెనీ స్టాల్ ను పరిశీలిస్తూ రాష్ట్రంలో ఉన్న 16 వేల గ్రామాలకు సంబంధించిన ప్లాస్టిక్, ఈ వేస్ట్, బ్యాటరీ తదితర డ్రై వేస్ట్ ను కలెక్ట్ చేసి టెండర్ లకు పిలుస్తామని అందులో పార్టిసిపేట్ అవ్వాలని ముఖ్యమంత్రి రీసైక్లింగ్ కంపెనీకి సూచించారు. నానో బబుల్ టెక్నాలజీ స్టాల్ ను పరిశీలిస్తున్న సమయంలో అక్కడ ఉన్న ప్రతినిధి ఈ మెషిన్ గురించి ముఖ్యమంత్రి కి వివరిస్తూ ఈ మెషిన్ ను సరస్సులు, చెరువులలోకి పంపించిన ఎడల శుభ్రం చేస్తుందని, తెలుపగా 3 ప్రదేశాలలో ఉన్నటువంటి చెరువులలో ఈ మెషిన్ ను పంపించి ఎలా ఉపయోగకరంగా ఉందో తెలియచేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారిని ఆదేశించారు. క్రిష్ణగిరి మండలం పోతుకల్లు గ్రామానికి చెందిన పుచ్చలపల్లి సుందర రామయ్య రైతు గ్రూపు సభ్యుడు మార్కండేయులుకు, దేవనకొండ మండలం కరివేముల గ్రామానికి చెందిన బిస్మిల్లా గ్రూపు రైతు షేక్ బడే షా వలీ కి ముఖ్యమంత్రి కిసాన్ డ్రోన్ లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, రాష్ట్ర న్యాయశాఖ ,మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి యన్.యండి. ఫరూక్,రాష్ట్ర రోడ్లు , భవనాలు, మౌలిక వసతులు , పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితరులు పాల్గొన్నారు.



## నయనతారను ఒప్పించేశారు

**● చిరు సరసన మరోమారు ఓకే**




ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు – నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# చుట్టమల్లె పాటకు గుర్తింపు రాలేదు

**● కొరియో గ్రాఫర్ బోస్కో మార్టిస్ ఆవేదన**




సినిమాలో ఏదైనా పాట హిట్ అయిందంటే.. దాన్ని కంపోజ్ చేసిన మ్యూజిక్ డైరెక్టర్ కష్టం ఎంత ఉంటుందో.. ఆ పాటకి స్టెప్పులు వేయించిన కొరియోగ్రాఫర్ కష్టమూ అంతే ఉంటుంది. కానీ, కొన్నిసార్లు కొన్ని పాటలు సూపర్ హిట్ అయినా.. కొరియోగ్రాఫర్‌కి తగిన గుర్తింపు లభించదు. అలాంటి పరిస్థితే తనకు వచ్చింది అంటున్నారు బోస్కో మార్టిస్. ఎన్టిఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమా ఏ రేంజ్ సక్సెస్ సాధించిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. అందులోనూ ప్రత్యేకంగా ఎన్టిఆర్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై రూపొందించిన 'చుట్టమల్లె' సాంగ్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. చుట్టమల్లె పాటకి అనిరుధ్ స్వరాలు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కొరియోగ్రాఫీ చేసింది బోస్కో మార్టిసే. కానీ, ప్రమోషన్స్ సమయంలో తన గురించి పెద్దగా మాట్లాడకపోవడం ఎంతో బాధ కలిగించిందని బోస్కో అన్నారు. కనీసం జాన్వీకపూర్ అయినా.. తన గురించి మాట్లాడుతుందని అనుకున్నాను కానీ, అది కూడా జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే హిందీలో 'బ్యాడ్ న్యూస్' అనే చిత్రంలోని 'తౌబా తౌబా' పాటకి తానే కొరియోగ్రాఫీ చేశానని చెప్పారు. ఆ సినిమా ప్రమోషన్స్‌లో విక్కీ కౌశల్ తన గురించి గొప్పగా చెప్పారని పేర్కొన్నారు. ఏదైనా పాటలు పాపులర్ అయినప్పుడు కొరియోగ్రాఫర్‌కు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కానీ పరిశ్రమలో ఇది కొరవడిందని తెలిపారు.



## రక్తం పంచుకు పుట్టిన వాళ్లే నా పతనాన్ని కోరుతున్నారు: మంచు విష్ణు

గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీ గొడవలపై నిత్యం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. ఆస్తి గొడవలు అని కొందరు అంటుంటే, లేదు లేదు ఇతర విషయాలలో గొడవలు అని అనేక ప్రచారాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని 2 వేల థియేటర్లలో విడుదల చేయనున్నారు. అయితే తాజాగా.. ఓ పాడ్ కాస్ట్‌లో మంచు విష్ణు మాట్లాడుతూ.. ముందుగా ప్రభాస్‌తో తనకి ఉన్న అనుభందాన్ని తెలియజేశారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు.ప్రభాస్ నేను చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతనిది. ఎవరి గురించి పట్టించుకోడు. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు అని మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ఇక 15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు అని అడిగాడు ప్రభాస్.ఎక్కువ కలిస్తే నేను నీకు నచ్చను బ్రదర్ అని అన్నాను అని మంచు విష్ణు తెలిపాడు ..మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి కలుసుకుంటే, మనం ఎప్పటికీ గ్రేట్ ఫ్రెండ్స్ గా ఉంటాం. ఎందుకంటే మనిద్దరం వేర్వేరు బడుల నుంచి వచ్చాం. నేను లేచే టైం.. నీ పడుకునే టైం. రెండూ డిఫరెంట్ కదా . అయినా సరే మనం ఎప్పటికీ మంచి సోదరులమే అని అతనితో చెప్పాను. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనాన్ని కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరి నా సక్సెస్ కోరుతున్నాడు. ఎన్ని జన్మలకైనా అతనికి నేను రుణపడి ఉంటాను. నిజంగా ప్రభాస్ కి నేను కృతజ్ఞుడిగా ఉంటాను అని మంచు విష్ణు అన్నారు. తన తండ్రి సంతోషమే తనకు ముఖ్యమని.. ఆయనకు మంచి పేరు తీసుకురాక పోయినా పర్వాలేదు కానీ ఆయనకు చెడ్డపేరు తీసుకురాకూడదని మంచు విష్ణు అన్నారు.




## కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?

**● మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు**

నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు– ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.

## హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

**- నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్**



ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ–మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్‌క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు– నిలబడి చప్పట్లు– కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక ప్రస్తుతం సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్నారు.

## తుడురుమ్‌లో అద్భుత నటన

**● టాలెట్ ప్రూవ్ చేసుకున్న శోభన**

ఇప్పటి జనరేషన్ కు అంతగా తెలియని ఓ అద్భుతమైన నటి శోభన. పేరుకు మలయాళమ్మాయి అయినప్పటికీ తెలుగులో ఆమెకు కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. 80-90స్‌లో వెండి తెరను ఓ ఊపు ఊపేసింది ఈ భామ. క్లాసికల్ డ్యాన్సరైన శోభన కళ్లతోనే హావా భావాలు పలికించగలదు. 40 ప్లస్, 50 ప్లస్‌లో హీరోయిన్లుగా రాణించాలంటే మాటలు కాదు. శోభన మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మెరుపులు మెరిపించడమే కాదు ఆమె నటిస్తే రికార్డులు క్రియేట్ అయ్యేలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. అప్పుడెప్పుడో 18 ఏళ్ల క్రితం తెలుగు తెరకు దూరమైన శోభన కల్కి 2898ఏడీ మరియంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి పవర్ ఫుల్ ఫెర్మామెన్స్ చూపించింది. 2024లో వచ్చిన కల్కి ఆ ఏడాది హయ్యేస్ట్ సెకండ్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తెలుగులోనే కాదు మలయాళంలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోన్న తుడరుమ్‌లో కూడా వన్ ఆఫ్ ది పార్ట్ అయ్యింది శోభన. సుమారు 15 ఏళ్ల తర్వాత మోహన్ లాల్‌తో జోడీ కట్టింది. ఏప్రిల్ 25న రిలీజైన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ. 200 కోట్లను కొల్లగొట్టి మలయాళంలో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలిచింది. లలితగా లాలట్టన్ భార్యగా చాలా సింప్లీ లుక్కులో కట్టిపడేసింది. ఇలా బ్యాక్ టు– బ్యాక్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుని 55 వయస్సులో ఏజ్ ఈజ్ జస్ట్ ఎ నంబర్ అని ప్రూవ్ చేస్తూ.. తన తరం నటీమణులకు ఇన్సిపిరేషన్ అవు తోంది. ఈ ఏడాదే ఆమెను పద్మ భూషణ్ అవార్డ్ వరించింది.

